ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

మహబూబ్‌నగర్ : fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

13-3-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 41, పేజీలు : 8+4 వెల : 6.50


**సిఎం కెసిఆర్‌కు అస్వస్థత**

7గంటల పాటు వైద్య పరీక్షలు

సిఎం త్వరగా కోలుకోవాలి: గవర్నర్

2లో

**ఇడి పబ్లిక్ ప్రాసిక్యూటర్ నితేశ్‌రాణా రాజీనామా**

## అందరి చూపు 'ఆస్కార్' వైపే





**ఆర్ఆర్ఆర్‌కు అవార్డుపై ఉత్కంఠ**

**'నాటునాటు' పాటపై జోరుగా బెట్టింగ్‌లు**

**హాలీవుడ్‌కు క్యూ కట్టిన సినీప్రముఖులు**

**లాస్‌ఏంజెల్స్, మార్చి12:** అంతర్జాతీయస్థాయిలో సినిమా అవార్డుల పంట పండించే అస్కార్ అవార్డుల ప్రధానోత్స వాలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అభిమానులకు ఉత్కంఠకు తెరతీస్తూ అవార్డుల కార్యక్రమం ప్రారంభ వేడుకలకు ఘనంగా శ్రీకారంచుట్టారు. లాస్‌ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో ప్రారొంభించిన ఈ సారి ఆస్కార్ వేడుకల్లో ట్రిపుల్‌ఆర్ చిత్రంపైనే అందరి ఫోకస్ పడింది. భారత కాలమానం ప్రకారం సోమవారం ఉదయం 5.30 గంట లకు లాస్ ఏంజెల్స్‌లో ప్రారంభం అయింది. ఇప్పటికే తెలుగు చలనచిత్రసీమకు సంబంధించి ఆర్ఆర్ఆర్ ≫2

## నేడు సభలో రగడ!



**సిబిఐ, ఇడి, అదానీలు లక్ష్యంగా పార్లమెంట్‌లో విపాక్షాలతో కలిసి బిఆర్ఎస్ ఆందోళన**

**ఆప్, ఎస్పీ, టిఎంసి, ఇతర పక్షాలతో బిఆర్ఎస్ చర్చలు**

**నేటి ఉదయం మల్లికార్జున వద్ద విపక్షాల సమావేశం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి12:** పార్లమెంట్ రెండో విడత బడ్జెట్ సమావేశాలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భం గా ఐటీ,సిబిఐ,ఈడీ దాడులను ఎండగడుతూ విపక్షాలతో కలిసి ఆందోళన చేసేందుకు బిఆర్ఎస్ సన్నద్ధమైంది. ఈ మేరకు ఆమ్ ఆద్మీ పార్టీ, సమాజ్‌వాదీ పార్టీ, టిఎంసీ, ఇతర పక్షాల నేతలతో చర్చలు చేశారు. సోమవారం నుంచి పార్లమెంట్‌లోనూ, పార్లమెంట్ బయట ఆందోళన కార్యక్రమాలు చేపట్టేందుకు వ్యూహారచన చేసుకుంది. కాగా, రాజ్యసభచైర్మన్ జగదీప్‌ధన్‌ఖడ్ పార్లమెంట్ లోని తన ఛాంబర్‌లో ఆదివారంనాడు అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఆర్థిక బిల్లు ఆమోదమే తప్ప ప్రధాన్యాత అని కేంద్రం పేర్కొనగా, రాజకీయ ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకొని సిబిఐ,ఈడీ దాడులు,అదానీ గ్రూప్‌పై ఆరోప ణలు వంటి అంశాలను లేవనెత్తేందుకు ప్రతిపక్షాలు సిద్ధమవుతున్నాయి. హిండె న్‌బర్గ్ నివేదిక అంశంపై తమపార్టీ చర్చకు పట్టుబడుతూనే ఉంటుందని కాంగ్రెస్ స్పష్టం చేసింది. ఆర్థిక బిల్లు ఆమోదమే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్య అంశమని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి ≫7

## మాజీ సిఎం కిరణ్ కాంగ్రెస్‌కు గుడ్‌బై

**బిజెపిలో చేరేందుకు అమిత్‌షా గ్రీన్‌సిగ్నల్**



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి 12:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బైచెప్పారు.కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక ≫2



హకీంపేటలో సిఐఎస్ఎఫ్ రైజింగ్ డే వేడుకల్లో మాట్లాడుతున్న అమిత్‌షా

## సిఐఎస్ఎఫ్ మరింత బలోపేతానికి చర్యలు

**ఉగ్రవాదం, వేర్పాటువాదాన్ని ఉక్కుపాదంతో అంతం చేస్తాం**

3లో

**54వ రైజింగ్ డే వేడుకల్లో కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వెల్లడి**

**అలరించిన పెరేడ్.. సిఐఎస్ఎఫ్ జవాన్ల సాహస విన్యాసాలు**



ఆదివారం జానకీపురంలో మీడియాతో ఎమ్మెల్యే రాజయ్య, సర్పంచ్ నవ్య, ఆమె భర్త ప్రవీణ్

## సర్పంచ్ నవ్యని నేనెప్పుడూ చూడలేదు

**ఆమె భర్త ప్రవీణ్‌పై అభిమానంతోనే టిక్కెట్ ఇచ్చా: ఎమ్మెల్యే రాజయ్య**

గ్రామాభివృద్ధికి రూ.25లక్షలు ప్రకటించి వివాదానికి చెక్ పెట్టిన ఎమ్మెల్యే రాజయ్య

2లో

నేను మాట్లాడుతున్న ప్రతిమాట నిజం: రాజయ్య

సమక్షంలోనే ఆరోపించిన సర్పంచ్ నవ్య

## నేడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్

16న లెక్కింపు

**పోటీలో 21 మంది అభ్యర్థులు**

**హైదరాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** హైదరాబా ద్- రంగారెడ్డి- మహబూబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికకు సంబంధించిన పోలింగ్ నేడు (సోమవారం) జరగనుంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్‌ను నిర్వహించనున్నారు.ఇందుకుసంబంధించి మొత్తం 9 జిల్లాలోలన కలిపి 137 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేశారు. ఇందుకు సంబంధిం చిన ఓట్ల లెక్కింపు ఈ నెల 16న ≫2




